# ‘ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి’




**డాక్టర్ గాయత్రీదేవిని సన్మానిస్తున్న ఆంధ్ర మహాసభ మహిళ శాఖ కార్యవర్గం.**

**సాక్షి, ముంబై:** మహిళలు తమ ఆరోగ్య పరిరక్షణ విషయంలో జాగ్రతగా ఉండాలని ప్రముఖ వైద్యురాలు గాయత్రీదేవి సూచించారు. ఆంధ్ర మహాసభ మహిళా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం నిర్వహించిన మదర్స్ డే వేడుకలను ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ గాయత్రి దేవి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆరోగ్యానికి సంబంధించి మార్గదర్శనం చేశారు. అనంతరం ఎస్.సుధీర్ ఆధ్వర్యంలో నటరవి గ్రూపు వారిచే కథక్ నృత్య కార్యక్రమం జరిగింది. మదర్స్ డే సందర్భంగా ఆంధ్ర మహాసభ మహిళ శాఖ అధ్యక్షురాలు భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత అభినందలు తెలియజేశారు.